# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 16 ఫిబ్రవరి,2024,పేజీలు 6


## అనకిలీ విత్తనాలను అరికట్టడంలో క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి15, సూర్య మేజర్ న్యూస్ :**

వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం, భూకమతాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, జిల్లాలోని నకిలీ విత్తనాలను అరికట్టడంలో క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ



విస్తరణాధికారులతో పంటల సాగు, నకిలీ విత్తనాల నియంత్రణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల విస్తరణాధికారులు వారి పరిధిలో ఉన్న భూ కమతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ వ్యవసాయ రంగంలో రైతులకు తగిన మెళకువలు అందించడంలో విధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నకిలీ విత్తనాల నియంత్రణపై అధికారులు క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, పంటలు, ఫర్టిలైజర్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, స్టాక్ నిల్వల రిజిస్టర్లు, స్టాక్ నిల్వలను పరిశీలించాలని, ఎలాంటి తేడా లేకుండా చూడాలని, పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫర్టిలైజర్స్లో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ఎరువుల నిల్వలు కలిగి ఉన్నా, నిర్ణీత ధరకు మించి అధిక ధరలకు విక్రయించినా, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోయినా నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు విధులు పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

మరో నెల రోజుల్లో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నందున ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పదవ తరగతి విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాల,మోడీ కెరిమెరి ను ఆకస్మికంగా తనిఖీ చేసి 10వ తరగతి సంబంధిత పాఠ్యాంశాల పూర్తి, ప్రత్యేక తరగతులు, హాజరు శాతం, అభ్యాస దీపికల తర్ఫీదు, సైకిల్ టెస్టుల నిర్వహణ అంశాలను పరిశీలించారు. సమ్మేటివ్ అసైన్మెంట్ మరియు లఘు





పరీక్షల జవాబు పత్రాలు, వారికి వచ్చిన మార్కులను పరిశీలించి విద్యార్థులు మరింత ఎక్కువగా మార్కులు సాధించేలా, సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతుల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు రూపొందించిన ప్రత్యేక కార్యచరణ, ప్రత్యేక తరగతులకు సంబంధించి విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు కృషి చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ ,అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ భరత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాదు,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యుత్తమ శిక్షణలు అందించి క్రీడారంగాలలో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ నెల 21, 22 తేదీలలో హైదరాబాదులో జరిగే పోటీలకు ఈ జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన వారిని ఎంపిక చేసి పంపించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు క్రీడలలో విజేతలుగా నిలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న క్రీడాకారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖేలో ఇండియా సౌత్ జోన్ నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన అబ్దుల్ అఫియజబీన్ క్రీడాకారిణికి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రంను కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఇఓ ప్రణీత, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు వెళుతున్న భక్తులకు

## భైంసా మార్కెట్ కమిటీ చైర్మెన్ జాదవ్ రాజేష్ బాబు

## ఆధ్వర్యంలో భోజనాల ఏర్పాటు

**భైంసా,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల నుండి అయోధ్య వరకు బుధవారం 7 గంటలకు స్పెషల్ ట్రైన్ బయలుదేరనుంది.కాగజ్నగర్ రైల్వే స్టేషన్ సమీపంలోని రామాలయం వద్ద ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అయోధ్య శ్రీరాముడి దర్శనానికి వెళ్తున్న సుమారు 1400 మంది రామ భక్తులకు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్, బీజేపి నాయకులు జాదవ్ రాజేష్ బాబు ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన కుమారుడు జాదవ్ విజయ్ మాట్లాడుతూ భక్తుల యాత్ర సఫలీకృతం కావాలని ఆశిస్తూ ఉడతా భక్తితో భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని భక్తుల ప్రయాణం సఫలం కావాలని అన్నారు.ప్రతి ఒక్కరు క్షేమంగా వెళ్ళి దేవుడిని దర్శించుకొని రావాలని అకాంక్షించారు. కాగజ్నగర్ డీఎస్పి కరుణాకర్,సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్లో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అయోధ్య కు వెళుతున్న భక్తులకు ప్రత్యేక ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ,విజయ్ జాదవ్,సిర్పూర్,ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలలో

# అత్యుత్తమ ఫలితాల సాధన దిశగా కృషి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్**

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షాలలో అత్యుత్తమ ఫలితాల సాధన దిశగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో జిల్లా విద్యాశాఖ, పంచాయతీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుండే విధంగా కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, జిల్లాలోని ఫంక్షన్హాల్లు / రైతు వేదికలలో ప్రత్యేక అవగాహన తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్న సందేహాలు నివృత్తి చేయడంతో పాటు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న భయం, అపోహలను తొలగించి వార్షిక పరీక్షలకు సన్నద్ధమయ్యే మానసిక వైద్య నిపుణుల ద్వారా చైతన్య పరిచేందుకు చర్యలు తీసుకోవాలని, మ్యాథ్స్, ఫిజిక్స్ విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రత్యేక అవగాహన తరగతుల కార్యక్రమంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు,



ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విషయ పరిజ్ఞానం తెలిసే విధంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గాను అందరు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ కు ఐ ఎన్ టి యు సి దూరం

**- జెట్టి శంకర్ రావు ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు**



**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

నేడు జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ కు ఐ ఎన్ టి యు సి దూరంగా ఉంటుందని గురువారం ఎస్ ఆర్ పి త్రీ గనిలో ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం నిర్వహించడాన్ని, రాష్ట్ర ప్రభుత్వం దేశంలో పాల్గొని కొత్త బ్లాక్ లు సింగరేణికి దక్కేలా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, అలాగే సింగరేణిలో కొత్తగా సి అండ్ ఎండిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బలరాం ఆశయాలకు 7ం. ఎం టీ లు సాధించడానికి కార్మికులు అధికారులు కంకణం కట్టుకున్న తరుణంలో, ఒక బాధ్యతయుత కార్మిక సంఘంగా సింగరేణి కార్మికులు అందరూ విధులకు హాజరు కావాలని కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఐఎన్టీయూసీ రీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ కరణ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు న అన్ని గనుల వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, విధులకు హాజరుకావాలని, కార్మికులు సమ్మెలో పాల్గొనడం మూలంగా,సంస్థ కు 85 కోట్లు, కార్మికులకు 18 కోట్లు, వేతనాల రూపంలో నష్టం వస్తుందని కావున కార్మికులు విధులకు తప్పకుండా హాజరు కావాలని ఐఎన్టీయూసీగా కోరుచున్నాము అని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం అనేక సమస్యలు డిపెండెంట్ ఉద్యోగాలు జూనియర్ అసిస్టెంట్ పెండింగ్ నియమకాలు, మైనింగ్ స్టాఫ్ సూటబుల్ జాబ్ సొంత ఇంటి పథకం 20 లక్షల వడ్డీ లేని రుణం, ఇలా అనేక కార్యక్రమాలు కార్మిక హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు ఉద్యోగ నియమకాలలో పెంపు 90% మెడికల్ ఇన్ వాలిటేషన్ కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా కార్మికులు గమనించాలని అన్నారు.ఈ సందర్భంగా నాయకులు కలవేన శ్యామ్, సిహెచ్ భీమ్ రావు , గరిగే స్వామీ, తిరుపతి రాజు, తూమ్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు పంట క్షేత్ర సందర్శన,అవగాహన కార్యక్రమం

**ఖానాపూర్,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్**

నూనె గింజల సాగు ప్రోత్సహించడంలో భాగంగా భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం – రాజేంద్ర నగర్ హైదరాబాద్ సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ , వ్యవసాయ శాఖ – నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో భవాపూర్ (అర్ ) తండా గ్రామం ఖానాపూర్ మండలం లోని షెడ్యూల్ తెగ రైతుల కు జనవరి లో జెసిఎస్ –1020 రకం నువ్వు విత్తనాలు విత్తనాలను షెడ్యూల్ తెగ ఉప ప్రణాళిక పథకం ద్వార షెడ్యూల్ తెగ రైతులకు పంపిణీ చేశారు. ప్రస్తుతం మొలక దశలో ఉన్న నువ్వు పంటలను భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం – ప్రిన్సిపాల్ సైంటిస్ డా. సురేష్ సందర్శించి నువ్వు పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు మరియు సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు తెలియజేసారు అలాగే రైతులకు వేప నూనె అందించారు, ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఎప్పటికప్పుడు పంటల సాగు విధానం లో మెళకువలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ విధానంలో ఎరువులు పురుగుమందులు తయారీ నేర్చుకోవాలని తెలియ జేశారు, అలాగే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇచ్చే పంటలు పండించాలని ముఖ్యంగా నువ్వు పంటసాగు , చేసి విలువ జోడింపు చేయడం



వల్ల అధిక ఆదాయం పొందడం జరుగుతుంది అని తెలియజేశారు, ఆలాగే సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా, ఇప్పటి వరకు నిర్మల్ జిల్లా లో రైతులకు అందించిన సేవలు వివరిస్తూ ముఖ్యం గా నూనె గింజల సాగు ప్రోత్సహించడం పై మాట్లాడడం జరిగింది. అదేవిధంగా మండల వ్యసాయాధికారి రవి మాట్లాడుతూ నేల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు చేపట్టల్సిన యాజమాన్య పద్ధతులు, పంట దిగుబడి పెంచే పద్ధతులు వివరించారు, ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి, ప్రతినిది అఖిల్ గ్రామ సర్పంచ్ వినేష్, రైతులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో బదిలీలలో భాగంగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీలపై జిల్లాకు వచ్చిన అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని, ప్రజలతో జవాబుదారితనంతో వ్యవహరించాలని అన్నారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే అర్జీదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి రాజ్వీర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా వి.గణపతి, మంచిర్యాల తహశిల్దార్గా కె. రమేష్, నస్పూర్ తహశిల్దార్గా పి. శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సిహెచ్.సతీష్లతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు బాధ్యతలు స్వీకరించారు.

సూర్య
శుక్రవారం 16 ఫిబ్రవరి , 2024

# ఎన్నికల నిర్వహణలో ప్రత్యేక బృందాల పాత్ర కీలకమైనది

## - జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసే వీడియో, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సహాయ వ్యయ పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ప్రత్యేక బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, బదిలీల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద సభ్యులు ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి తక్షణమే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని, గత శాసనసభ ఎన్నికలలో విధులు నిర్వహించిన వారు ఎవరైనా బదిలీపై వెళితే వారి స్థానంలో ఇతరులను నియమించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని, సరైన ఆధారాలు లేని డబ్బులు, ఆభరణాలు, కానుకలను సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో భద్రపరిచి పంచనామా ప్రక్రియ పూర్తయిన తర్వాత అప్పగించాలని, ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరణ చేయడం జరుగుతుందని, తనిఖీల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు ఇతరత్రా ప్రచార సంబంధిత అంశాలపై దృష్టి సారించి వీడియో చిత్రీకరణ చేసి వ్యయ పరిశీలకులకు వివరాలు అందించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో కంట్రోల్ రూమ్, సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత విద్యుత్ కై లబ్దిదారులు ఆన్లైన్ చేయించుకోవాలి



**కడెం,ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**

గృహలక్ష్మి పథక లబ్ది దారులు ఉచిత విద్యుత్ కొరకు ఆన్లైన్ చేయించుకోవాలని విద్యుత్ అధికారులు అన్నారు. గురువారం కడెం మండలంలోని దర్మజిపెట్ గ్రామం లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కొరకు జె ఎల్ యం వెంకటేష్ లబ్దిదారుల వివరాలను ఆన్లైన్లో పొందుపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతు లబ్దిదారులు వారి వెంట ఏదైనా కరెంట్ బిల్ , ప్రజా పాలన దరకాస్తు రశీదు , రేషన్ కార్డ్ తో పాటు ఆధార్ కార్డ్ వెంట తీసుకువచ్చి సహకరించి ఆన్లైన్ చేయించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అదే విధంగా ధర్మాజిపేట్ గ్రామపంచాయతీలో అభయహస్తం పథకంలో భాగంగా గృహజోతి పథకాన్ని మన గ్రామ పంచాయితీలో అమలు పరుస్తున్న నేపథ్యంలో మన గ్రామస్థులు ప్రతి ఒక్కరు ఉచిత 200 యూనిట్ల కరెంట్ ను వినియోగించుకోవాలి అని మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇందులో గ్రామ అధ్యక్షులు దిన్ లింబన్న ,కిషన్ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు యాదగిరి,మార్కెట్ డైరెక్టర్ సత్యం,యూత్ అధ్యక్షులు లచ్చపాటి అశోక్,సీనియర్ నాయకులు గురిజాల రాజన్న, గ్రామ నాయకులు అమరగొండ రాజన్న,శ్రీనివాస్ రెడ్డి మరియు విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం

## - మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

**ముధోల్,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టితోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం కలుగుతుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ పటేల్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని అష్ట గ్రామంలో రూ. 13.70 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్డులను వేయ డం జరిగిందన్నారు. గ్రామాలు కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయ న్నారు. కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు కార్యకర్తలు చేరి పార్టీ పటిష్టతమ వుతుందన్నారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లావణ్య రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ ఆత్మ స్వరూ ప్ ,మాజీ జడ్పీ చైర్మన్ జుట్టు అశో క్ ,మాజీ ఎంపీపీ భోజారాం పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తలు ముత్యం రెడ్డి, శంకర్ చంద్రే, మండల కాంగ్రెస్అధ్యక్షులు రావుల గంగారెడ్డి, యూత్ అధ్యక్షులు రావుల శ్రీనివాస్,మం దలం కిసాన్ సెల్ అధ్యక్షులు బద్దం సాయి రెడ్డి నాయకులు ప్రేమ నాథ్ రెడ్డి, అజీజ్ తదితరులు ఉన్నారు.



# పూర్వ వైభవం సంతరించుకుంటున్నకాంగ్రెస్ పార్టీ

**ముధోల్,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్ :**

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటోందని మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో రాగానే కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బలపడుతోంది. గత కొన్ని రోజుల నుండి ప్రజాప్రతినిధులు, ఇతర పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున వలసలు పెరిగాయి. గురువారం ముధోల్ మండలంలోని అష్ట గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ రమేష్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడిందని తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేరుస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున వలసలు పెరుగుతున్నాయి. నియోజకవర్గం లో పార్టీ పూర్వ వైభవం సంతరించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షిండే ఆనంద్ రావు పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, పతంగే కిషన్, మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**తలమడుగు,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

అటు తెలంగాణ ఇటు బోథ్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో గల బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు గోక భూమారెడ్డి, బిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లేష్, కుమ్మరి శంకర్, జువ్వక్ ఉత్తం ,ఎల్మ మోహన్‌లు బోత్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డీ భోజ రెడ్డిలా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్,మాజీ జెడ్పిటిసి బి బాబన్న, నాయకులు ఈ ప్రకాష్ రావు,ఎంపీటీసీ వెంకట యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ అశోక్, మైనారిటీ సెల్ అధ్యక్షులు రఫిక్, నాయకులు కే ప్రతాప్,ఎల్ ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, జి సాంబశివ్,బాలాజీ, దివాకర్, జి రామ్ రెడ్డి, కే మహేందర్, సుభాష్ యాదవ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన అర్.ఎస్.పి

**బెజ్జూర్,పిబ్రవరి 15బీసూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల పరిధిలో స్వేరోస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంటును బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవేంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత క్రీడా స్ఫూర్తితో జీవిత లక్ష్యాలను నిర్దేశించుకొని, ఉన్నత స్థానాలను పొందాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్రీడలు శారీరక,మానసిక ఆరోగ్యానికి పెంపొందిస్తాయని అన్నారు. యువతతో కాసేపు క్రికెట్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శుడు సిడెం గణపతి,నాయకులు దుర్గం ప్రవీణ్,ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా,సర్పంచ్ రవి,జాడి శ్యామ్ రావు,కొండా రాంప్రసాద్,ఖ్వాజామియా,విజయ నిర్మల,సిడెం జ్యోతి,దుర్గం వెంకటేష్,జావిద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.



## వికాస్ పాఠశాలలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**భైంసా,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వికాస్ ఉన్నత పాఠశాలలో బంజారాల ఆరాధ్య నాయకుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క ఆధ్యాత్మిక బోధనలు అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ చారి, కరస్పాండెంట్ రవిన,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణంలోని సాయి నగర్‌లో నిర్వహించిన బంజారాల ఆరాధ్యదైవం ఆధ్యాత్మికవేత్త,సంఘ సేవకులు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా గిరిజన బంజారా సోదర సోదరిమనులందరు కలిసి ఎంతో వైభవంగా ఉత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బంజారా పౌరుడు శ్రీ.సంత్ సేవాలాల్ మహారాజ్ పరంపూజ్జ శ్రీ.రామారావ్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరూ భక్తి శ్రదలతో మెలగాలని అన్నారు ఈ కార్యక్రమంలో బంజారా సోదర సోదరీమణుల మండల బి.ఆర్. ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్‌కు సూర్య పాత్రికేయుల ఘన సన్మానం

**భైంసా,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్ కుమార్తె చాతరాజు దీప్తి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలలో భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో నర్సింగ్ ఆఫీసర్‌గా ఉద్యోగం సంపాదించింది. ఈ సందర్భంగా దీప్తిని ముధోల్ సూర్య ఆర్ సి ఇంచార్జ్ చాతరాజు దుర్గాప్రసాద్,నిర్మల్ సూర్య ఆర్ సి ఇన్చార్జ్ శేషగిరి రాజు,సూర్య భైంసా రిపోర్టర్ సాయినాథ్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.



## సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో నడవాలి -ఎమ్మెల్యే జాదవ్ అనీల్

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 15, మేజర్ సూర్య న్యూస్**

శ్రీ సంత్ సేవాలాల్ మహ రాజ్ చూపిన మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనీల్ అన్నారు గురువారం మండలంలోని కొల్హారి తండాలో నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సేవాలాల్ బోధనలు అందరు అనుసరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలన్నారు అలాగే గ్రామంలో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు గుడిహత్నూర్ మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మనంద్ జిల్లా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రాథోడ్ రామారావ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆడే శీల, మాజీ సర్పంచులు జాదవ్ సునీత, తిరుమల్ గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ ముండే సంజీవ్ బీఆర్ ఎస్ నాయకులు జాదవ్ రమేష్, రవి నాయక్, కేంద్రే మాధవ్ తదితరులు పాల్గొన్నారు.






## వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,మేమొంటోస్ అందజేసిన భైంసా ఏఎస్పీ సుభాష్ క్రాంతిలాల్ పాటిల్

**కుంటాల,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కుంటాల మండలంలోని కల్లూరు,కుంటాల,లింబా(కే),ఓలా, కుంటాల మోడల్ స్కూల్ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భైంసా ఏఎస్పి సుభాష్ క్రాంతిలాల్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం,మేమొంటోస్ అందించారు. అనంతరం ఏఎస్పీ సుభాష్ క్రాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు అందరు పాటించాలని,విద్యార్థులు చదువులో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంటాల మండల తహసిల్దార్,సీఐ శ్రీనివాస్,ఎస్ఐ హన్మండ్లు, కుంటాల పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రతన్ కుమార్, కల్లూరు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్,లింబా(కె) పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిట్టపల్లి నర్సయ్య,ఓలా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు,కుంటాల ప్రభుత్వ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సగ్గం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ శాసన సభ్యుని హెూదాలో రామారావు పటేల్ మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు.తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు చెబుతూ.. మొదటి ప్రసంగంలోనే అవినీతిపై దుయ్యబట్టారు.ప్రతిష్ఠాత్మక బాసర ట్రిపుల్ఐటీకి అవినీతి చెదలు పట్టాయని, ప్రక్షాళన చేయాలని స్పీకర్ సమక్షంలో తెలియజేశారు. గత ఎనిమిదేళ్లుగా ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.అవినీతికి పాల్పడిన వీసీని తొలగించాలన్నారు.8700 మంది విద్యార్థులున్న ట్రిపుల్ఐటీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు.డైరెక్టర్ కు ఎలాంటి అధికారాలు ఇవ్వకపోవడంతో పాలన కుంటుపడిందన్నారు.18 నెలలుగా వీసీ పర్యవేక్షణ లేదన్నారు.హాస్టల్ గదులలో ఒక్కో రూమ్లో ముగ్గురు బాలికలు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.యూనివర్సిటీలో గత ప్రభుత్వ హాయాంలో ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు.హాస్టల్లో బాత్రూమ్కు సరిగ్గా లేవని,భోజన వ్యవస్థ అధ్వాన్నంగా ఉందన్నారు.రూ.12కోట్లతో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, దీనిపై విచారణ జరపాలన్నారు.గత ప్రభుత్వం బాసర ఆలయ పునర్నిర్మాణానికి రూ.50కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి రూ.42 కోట్లను వెనక్కి తీసుకుందని తక్షణమే నిధులు మంజూరు చేసి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు.పల్సికర్ రంగారావు ప్రాజెక్టు మూలంగా గుండెగాం వాసులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని,పునరావాసం కింద కేవలం కాగితాలకు మాత్రమే గత ప్రభుత్వం రూ.90కోట్లు మంజూరు చేసిన ఇప్పటి వరకు బాధితులకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు.తానూర్ మండలంలో వడగాళ్ల వానతో వెయ్యికి పైగా ఎకరాల్లో నష్టం జరిగిందని,సర్వే చేయించి రైతులను పరిహారం ఇవ్వాలని కోరారు.సుమారుగా10 నిమిషాల పాటు ఆయన అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను విన్నించారు.

## బెల్లంపల్లి ఏసీపీగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**



బెల్లంపల్లి నూతన ఏసీపీగా ఏ. రవికుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. బెల్లంపల్లి డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజల, పోలీసు ఉన్నతాధికారుల సహకారంతో అన్ని విధాల కృషి చేస్తానన్నారు. ప్రజలు తమకు ఏమైనా సమస్యలు ఎదురైతే తమతో నేరుగా సంప్రదించవచ్చన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానన్నారు. ఆయన గతంలో బెల్లంపల్లి టూటౌన్, నెన్నెల ఎస్సైగా పని చేశారు. బెల్లంపల్లిలో పనిచేసిన ఏసిపి సదయ్య కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ కు బదిలీ అయ్యారు. గురువారం ఆయన ఆసిఫాబాద్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన బెల్లంపల్లి ప్రజానీకంతో మీడియా మిత్రులతో. ఎంతో సన్నిహితంగా ఉంటూ అందరికీ మార్గదర్శకంగా ఉంటూ శాంతి భద్రత విషయంలో ఎప్పటికప్పుడు తనదైన శైలిలో సమస్యను పరిష్కరిస్తూ ముందుకు సాగేవారని ప్రజలు అంటున్నారు.

## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని కాకతీయ కాలనీలో భక్తిశ్రద్ధలతో భోగి బండారు కార్యక్రమం నిర్వహించి, శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జాతి ప్రజల కోసం చేసిన కృషిని జప్తికి తెచ్చుకొని, వారిని భక్తిశ్రద్ధలతో భోగ్ బండారో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది,అహింస, జంతుబలిని నిషేధించడం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, గిరిజన లంబాడి ప్రజలు స్థిర నివాసం ఏర్పరచుకొని, మెరుగైన వ్యవసాయ విధానము నేర్చుకొని సుస్థిర జీవనాన్ని గడపాలని, ఐక్యంగా ఉండి సంస్కృతి సంప్రదాయాలు కాపాడుతూ భావితరాలకు ఆదర్శంగా ఉండాలని, సర్వ మతాలను సమానంగా చూస్తూ, పరులకు కీడు చేయకుండా, సమాజ అభివృద్ధి కోసం పరిరక్షణ కోసం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ప్రబోధనలను భావితరాలకు అందించవలసిన అవసరం ఉందని లంబాడీ జేఏసీ మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు తేజావత్ రాంబాబు నాయక్ పేర్కొన్నారు. 285 వ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సందర్భంగా 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భక్తి భావనతో పాటు, సామాజిక బాధ్యతగా జాతీ ప్రజల అభివృద్ధి కోసం, సమస్యల సాధన కోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, ఐక్యమై ముందుకు సాగాలని భోగి బండారు నిర్వాహకులు తేజావత్ రాంబాబు నాయక్,తేజావత్ పాపా లాల్ నాయక్ పేర్కొన్నారు. మానవ నియ విలువలతో ఆదర్శవంతమైన, మానవ విలువలతో విరసిల్లి సమాజ నిర్మాణం కోసం పాటుపడదామని శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆదర్శాలను తీసుకొని అన్ని కులాలకు మతాలకు, లంబాడి గిరిజన సమాజము ఆదర్శవంతమైన భావనతో ముందుకు సాగాలని వారు కోరారు.ఇట్టి కార్యక్రమంలో లంబాడి నాయకులు బానోతు రామారావు, యువకులు కుల్సోత్ సీతారాం నాయక్, తేజావత్ రామకృష్ణ నాయక్, తేజావత్ దామోదర్ నాయక్, వాంకుడోత్ రవి నాయక్, కున్సోత్ సతీష్, కుసోత్ సంతోష్, డాక్టర్ తేజావత్ రాధాకృష్ణ నాయక్, టి సరిత, కమలాబాయి, సరోజా, వనిత, తేజావత్ సాయి ప్రతీక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ ఎంపీడీవోగా రమేష్ నియామకం



**కాగజ్ నగర్,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి .రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఎంపీడీవోగా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ గత 4 నెలలుగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీపై వెళ్లారు.పెద్దపెల్లి జిల్లా మంథని ఎంపీడీవో పనిచేసిన బి. రమేష్ కాగజ్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బదిలీపై వచ్చారు.

## కారుకు టాటా చెప్పి హస్తంతో నేస్తనికి సై అంటున్న బీఅర్ఏస్ నాయకులు

### కాంగ్రెస్‌లో జోరు...బీఆర్ఎస్ లో అలజడులు


**- పది రోజుల కిందట సూర్య దినపత్రికలో “నేను వెళ్తున్న మీరు వస్తారా” అనే స్టోరీ పది రోజుల్లోనే నిజమయింది**

**తలమడుగు,ఫిబ్రవరి15,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీ నుంచి ముఖ్య నేతలు కాంగ్రెస్ కండువా కప్పుతున్నది చూస్తూనే ఉన్నాం. అదే తోవలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలో గల తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ అదే గజేందర్, డీసీసీబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి మండల జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి సమక్షంలో తలమడుగు మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు అందులో తలమడుగు మండలం బిసి సేల్ అధ్యక్షులు సైతం కారు దిగి హస్తంతో జోడి కట్టడం టిఆర్ఎస్ పార్టీలో అలజడలు చెబుతున్నాయి. గత కొన్ని రోజుల కిందటనే సూర్య దినపత్రికలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి నేను వెళ్తున్న మీరు వస్తారా స్టోరీని వెయ్యడం జరిగింది అది 10 రోజుల వ్యవధిలోని నిజమైంది. వీరే కాదు మండలంలో మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఇదివరకే అంతర్గతంగా సమావేశాలు నడిపరని మండలంలో జోరుగాని ప్రచారాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ నేతలు కారుకు టాటా చెప్పి హస్తంతో నేస్తం చేయడానికి చూస్తున్నట్లు మండలంలో గట్టిగానే వినిపిస్తున్నాయి.చాలా మంది మండల బి ఆర్ ఎస్ నేతలు పార్టీ సమావేశాలకు ప్రెస్మట్లకు హాజరు కాకపోవడం గమనార్హం.బోథ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ నుంచి గెలిచారు ఆయనకు తోడుగా నాయకులు ఉంటారా లేదా ఒక్కొక్కరు ఒక్కొక్కరు కారు ను ఖాళీ చేసి చేతును పైకి లేపుతారా చూడాల్సిందే.



## జీవనశైలి వ్యాధులు-ఆహార మొక్కల ఆధారిత సంపూర్ణ పోషణ పై అవగాహణ కార్యక్రమం




**భైంసా,ఫిబ్రవరి 15,సూర్య మేజర్ న్యూస్**

చిన్న వయసులోనే పెరుగుతున్న అసంక్రమిత వ్యాధులైన బీ వీ , ష ు గ ర్ , ఊ బ కా య ు వ ు ు , ధై రా ం ు ు డ్ వ్యాధిగ్రస్తులకు,ఆరోగ్యాభివృద్ధిని కోరుకునే వారికి గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యములో ఈనెల 17వ తేదీ శనివారం ఉదయం 11గంటలకు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ జీవనశైలి వ్యాధుల చికిత్స నిపుణులు డాక్టర్ రాజేందర్ రామగిరి ద్వారా అవగాహణ కార్యక్రమాన్ని బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించబడుతుందని ఆరోగ్యభారతి రాష్ట్ర సభ్యులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ తెలిపారు.అంతేకకుండా ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గిరిజన శక్తీ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**కడెం,ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**

కడెం మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో గిరిజన శక్తీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణావత్ సిద్దార్థ్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను గిరిజన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపినటువంటి బాటలో నడవాలని , సేవాలాల్ మహారాజ్ ఆశయాలను రానున్న తరాలకు చాటి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సభవత్ రవి, గుగ్లవత్ వేణు నాయక్, లకావత్ పవన్, హపవత్ రాజేందర్, కిషన్, భూక్యా నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ & యాంటీ కరప్షన్ కౌన్సిల్ (వీసిసి) లోగో ఆవిష్కరణ

## - నేర నియంత్రణ ప్రధాన లక్ష్యం: కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

విజిలెన్స్ & యాంటీ కరప్షన్ కౌన్సిల్- వీసిసి లోగోను క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని వి ఎ సి సి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె, అడ్వకేట్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన ప్రజా పోలీసు సంబంధాలను అభివృద్ధి చేయడం, సమాజం నుండి అవినీతిని, ఇతర సాంఘిక దురాచారాలను నిర్మూలించడమే లక్ష్యంగా కౌన్సిల్ పనిచేస్తారని అన్నారు. అవినీతిని నిర్మూలించడానికి, అవగాహన కల్పించడానికి పోలీసు,మీడియా,ప్రజలకు ఉమ్మడి వేదికగా కౌన్సిల్ పనిచేస్తుందన్నారు. అన్ని రకాల నేర కార్యకలాపాలను నియంత్రించడానికి పోలీస్ , మీడియా మద్దతుతో కౌన్సిల్ సభ్యులు పనిచేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో దుర్గం వెంకటేష్, మోతె రవి, వేల్పుల మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, బాలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మందమర్రి ఎస్సై గా శివనీతి రాజశేఖర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్.**

రామగుండం కమిషనరేట్ పరిధిలోని కాళేశ్వరం జోన్ 1 లో 14 మంది ఎస్సైలకు స్థాన చలనం కలిగింది. బదిలీల్లో భాగంగా తాండూర్‌లో విధులు నిర్వహిస్తున్న శివనీతి రాజశేఖర్ మందమర్రి పట్టణ నూతన ఎస్ఐ గా నియమితులయ్యారు. మందమర్రిలో విధులు నిర్వహించిన పి చంద్ర కుమార్ లక్సెట్ పేట్ కు బదిలీ అయ్యారు.



# విద్యార్థులకు వినికిడి లోపం పరీక్షలు

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విహియర్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వినికిడి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విలీన విద్య సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వి హియర్ అనే సంస్థ సామాజిక బాధ్యతగా 18 సంవత్సరాల లోపు వినికిడి లోపం గల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారని తెలిపారు. 65 మంది విద్యార్థులలో 57 మందికి లోపం ఉన్నట్టు గుర్తించారు.



# ఈ నెల 16న విద్యార్థులతో భారీ ర్యాలీ

**నిర్మల్ ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ టు ఆర్మూర్ వయా నిర్మల్ రైల్వే లైన్ కోసం రైల్వే లైన్ సాధన కమిటీ నిర్మల్ జిల్లా చేపట్టిన ఈనెల 16న భారీ ర్యాలీకి తరలిరావాలని రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ లింగన్న గురువారం పిలుపునిచ్చారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యార్థుల సంఘాలతో చేపట్టే ఈ భారీ ర్యాలీకి అధిక సంఖ్యలో విద్యార్థులు రావాలని కోరారు. ఇందులో సాయన్న, గణేష్, కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.




# ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లోని ఆర్కే-4 గడ్డ లో నివాసం ఉంటున్న గుజ్జ సుధాకర్ ఆరు సంవత్సరాల నుండి ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్నాడు మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల పక్షవాతం వచ్చి మంచం లోనే ఉంటున్నాడు, వీరు ఉంటున్న ఇల్లు 5 సంవత్సరాల క్రితం కూలిపోవడం జరిగింది. వీరు వేరే వాళ్ళ ఇంట్లో ఆశ్రయం పొందుచున్నారు. ప్రస్తుతం వీళ్ళు ఉండడానికి ఇల్లు కూడా లేదు. వీరి దీన స్థితి విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీరి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బి.లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షుడు బి. భూమేష్, వైస్ ప్రెసిడెంట్ ఏ.కుమార్, సభ్యులు సట్ల మహేందర్, సుంకరి. మల్లేష్ పాల్గొనడం జరిగింది.

# నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షున్ని కలిసిన ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు

**నిర్మల్ ఫిబ్రవరి 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ను ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు కలిశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామన్ పల్లి శేఖర్, మల్యాల కరుణాకర్, కే.డి.ఆర్ సోషల్ మీడియా టీం అధ్యక్షులు కాళ్లే బుచన్న తదితరులు పాల్గొన్నారు.

# పెంబి సర్వ సభ్య సమావేశం వాయిదా

**పెంబి, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరగవలసిన మండల సర్వ సభ్య సమావేశం ను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ రమాకాంత్, ఎంపీపీ భూక్యా కవితలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశలు కొనగతున్న కారణంగా సర్వే సభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయం గ్రహించి సహకరించాలని కోరారు.

# బంద్ విజయవంతం చేయాలని కోరుతూ గోడప్రతులు విడుదల

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాల డ్రైవర్ యూనియన్ సంఘం నాయకులు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ గోడ ప్రతులను విడుదల చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. విద్యుత్ చట్ట సవరణను రద్దు, రంగ సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిలిపివేయాలన్నారు.

# ఎంపీడీఓ రమాకాంత్ కు సన్మానం

**పెంబి, ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల పెంబి మండల నూతన ఎంపీడీఓగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ రమాకాంత్ కు గురువారం పెంబి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక నాయకులు సన్మానం చేశారు.మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సల్ల రమేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్,ప్రవీణ్, జగన్, ఆశవర్కర్ విశ్వరూప, సుశీల, ఆశ వర్కర్ లు లావణ్య, షైక్ అరిష్ తదితరులు ఉన్నారు.

# బీజేపి ఎల్పీ నేతగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని ప్రకటించిన స్పీకర్

**నిర్మల్ ఫిబ్రవరి 15, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేతగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం ప్రారంభమైన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మహేశ్వర్ రెడ్డిని బీజేఎల్పీ నేతగా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తోటి ఎమ్మెల్యేలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లిలో శ్రీలక్ష్మి క్లినిక్ ప్రారంభోత్సవం

## - ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన నాతరి స్వామి

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 15 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలోని తిరుమల హిల్స్ లో శ్రీలక్ష్మి క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, అనంతరం డాక్టర్ అమర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపిస్తూ మా గ్రామ పంచాయతీలో క్లినిక్ ప్రారంభించడం చాలా ఆనందకరమని దగ్గర్లో డాక్టర్ లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న సమయంలో, మీరు క్లినిక్ ప్రారంభించడం మా ఈ గ్రామ పంచాయతీ ప్రజలందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని, పేద ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తూ స్వతాగా కన్నాల గ్రామపంచాయతీలో ఒక మంచి హాస్పటల్ నిర్మించి పేద ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని, డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా, పేదల ప్రజలకు వైద్య సేవలు అందించడమే మానవతా భావంతో సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని, మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీలక్ష్మి క్లినిక్ యాజమాన్యం స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.